

# అడల్ట్స్ ఓన్లీ కథ

-డా.కొరారి వాణీచలపతిరావు

# ఆకర్షణ

అనితకూ, అనురాగ్‌కూ మధ్య ఏదో సంబంధం ఉందన్న పుకార్లు ఉన్నట్టుండి ఆ వీధివీధంతా గుప్పుమన్నాయి. అది అక్రమ సంబంధమా, సక్రమ సంబంధమా అన్నది ఎవ్వరికీ తెలియకపోయినా ఊహాగానాలు మాత్రం సినిమాలెవల్లో తారాస్థాయికి చేరుకున్నాయి.

''అనురాగ్...మనం ఇలా కలుసుకోవటం చూసేవాళ్ళకు బాగుండదు కదూ!'' అంది అనిత.

''నీకు బాగుంది కదా?'' అన్నాడు అనురాగ్.

''అంత సూటిగా అడిగితే ఏం చెప్పను. అందులోనూ ఓ వివాహితను పట్టుకుని!''

''నువ్వేమీ చెప్పొద్దు. నా రాక నీకు సంతోషాన్ని కలిగిస్తోందని నీ కళ్లు, నీ ముఖమే చెబుతున్నాయి''

''మరి నీకు?''

''ఒక్క మాటలో చెప్పాలంటే నువ్వు నన్ను అయస్కాంతంలా ఆకర్షిస్తున్నావు. నిన్ను చూడకుండా నీతో మాట్లాడకుండా నేను ఒక్కరోజయినా ఉండలేకపోతున్నాను''

''నేను అంత అందంగా ఉంటానా?''


''అందమొక్కటేనా...మనిషిలో ఆకర్షణీయమైనవి ఇంకా చాలా ఉంటాయి. మా ఆవిడా అందంగా ఉంటుంది. పచ్చటి పసిమి దేహం...వత్తైన పొడవాటి జుట్టు..ముద్దబంతిపువ్వులా ఉంటుంది. కానీ ఏం లాభం చదువు లేదు. తెలివితేటలు లేవు. చలాకీతనం లేదు. అందం తప్ప ఆకర్షణ లేదు''

''ఆకర్షణ అంటే?''

''గ్లామరస్‌గా ఉండటం! మా ఆవిడ ముద్దబంతి అయితే నువ్వు విరజాజి పువ్వువి. ఆవిడ సతీసావిత్రి, సతీ సుమతి టైప్ అయితే నువ్వు అప్సరసలాంటిదానివి''

''బాగుంది పోలిక- కానీ అనురాగ్-ఒక్కోసారి నాకు భయమేస్తుంది! మనం తప్పుచేస్తున్నామేమో అనిపించి చాలా గిల్టీగా ఫీలవుతాను. అయినా ఎందుకో నిన్ను చూడకుండా నేనూ ఉండలేకపోతున్నాను. ఈ ఆకర్షణకు ఇంతటి శక్తేమిటి! ఆడ, మగ మధ్య ఆ భగవంతుడు ఇంతటి ఆకర్షణను ఎందుకు పెట్టాడు? అనిపిస్తుంది ఆలోచిస్తుంటే''

''అదే సృష్టివిచిత్రం..అయినా అంతగా నువ్వు భయపడాల్సిందీ, గిల్టీఫీల్ కావాల్సిందీ ఏముంది..మనం ఏం తప్పు చేస్తున్నామని? మన అభిరుచులు, మన క్వాలిఫికేషన్స్, మనం చేస్తున్న జాబ్ ఒకరకంవి గనుక తరచూ కలుసుకుంటున్నాం. ఆసక్తి కలిగించే విషయాలను కబు



ర్లుగా చెప్పుకుంటున్నాం. కంప్యూటర్ ముందు కూర్చుని జాబ్‌కు సంబంధించిన టాపిక్స్ చర్చించుకుంటున్నాం'' అన్నాడు అనురాగ్ తేలిగ్గా తీసుకుంటూ.

''అంతకుమించి ఇంకేమీ లేనట్లే కదా'' మనసు శోధనలోపడి అంది అనిత.

''చెప్పాగా- ఏదో బలమైన ఆకర్షణ మాత్రం ఉందని.. ఆ ఆకర్షణ పైవాటివల్ల వచ్చిందే కొంతవరకూ! అనితా..నేనో ప్రాక్టికల్ మనిషిని. ఏది ఆలోచించినా, ఏ పని చేసినా అది నాకు సుఖాన్ని, సంతోషాన్ని, తృప్తిని కలిగించాలని కోరుకుంటాను. అందరూ నాలాగే ప్రాక్టికల్‌గా ఉండాలన్నది నా అభిమతం''

''ప్రాక్టికల్ అంటే?''

''చెప్పనా? ఉదయం నిద్రలేవగానే మా ఆవిడ నాకు చక్కటి కాఫీ ఇస్తుంది. రుచికరమైన టిఫిన్ పెడుతుంది. నేను 'వద్దు..వద్దు' అంటున్నా వినకుండా నా బట్టలు ఇస్త్రీ చేస్తుంది. నా షూ పాలిష్ చేస్తుంది. నాకు క్యారేజ్ తెచ్చి చేతికందిస్తుంది. మళ్ళీ సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికెళ్ళగానే..మంచి 'టీ' ఇచ్చి, లుంగీ తెచ్చి చేతికందించి.. తినటానికి స్నాక్స్ ఏమయినా పెడుతుంది అన్నీ మౌనంగానే చకచకా 'ఇది నా డ్యూటీ' అన్నట్లుగా చేసేస్తుంది''

''బాగానే ఉంది కదా?''

''ఏంటి బాగుండేది.. ఆ పనులన్నీ ఓ పనిమనిషి..ఓ వంటమనిషి కూడా చేస్తారు. భార్య అంటే 'కీ' ఇచ్చిన బొమ్మలాగానో, మాటలు నేర్పించిన చిలకలాగానో, చలిమిడి ముద్దలాగానో కాదు ఉండాల్సింది. తనకంటూ ఒక రుచి, అభిరుచి, ఓ అనుభూతి, ఓ జీవితం, వ్యక్తిత్వం, ఇష్టాయిష్టాలు అంటూ ఉండాలి. భర్తతో మాట్లాడాలి, పోట్లాడాలి, అలకలు, సాధింపులు సాగించాలి. అప్పుడే జీవితం చైతన్యవంతంగా ఉంటుంది. ఆ కాపురం నిత్యనూతనంగా, సందడిగా, సరసంగా ఉంటుంది. శ్రావణిలో ఇవేవీ లేవు.

తను పురాణకథల్లోని పతివ్రతా స్త్రీ టైపు మాత్రమే కాదు! చాలా భయస్థురాలు. చాలా అశక్తురాలు కూడా. ఇంటి గడప దాటి బయటకు కాలుపెట్టడానికి ఇష్టపడదు. ఆమెకు చీకటంటే భయం. పరాయి మగాడంటే భయం, గోడ మీది బల్లి అంటే భయం. ప్రతి పనికీ నామీద ఆధారపడి ఉంటుంది. అలాంటి ఆడవాళ్ళంటే నాకు చిరాకు. తనతోడి జీవితంలో నాకు యాంత్రికత తప్ప ఎలాంటి ఆనందం, తృప్తి, థ్రిల్లూ కలగటం లేదు. ఉత్తర దక్షిణ ధృవాల్లాంటి మగ, ఆడలను మొగుడూ పెళ్ళాలుగా ఆ దేవుడు ఎందుకు కూరుస్తాడో నాకు అర్థం కాదు. నిన్నూ, నన్నూ భార్యాభర్తల్ని చేస్తే మన కాపురం ఎంత సరదాగా ఉండేది?'' అన్నాడు అనురాగ్, అనిత కళ్ళల్లోకి గుచ్చి గుచ్చి చూస్తూ. ఒక్క నిముషం అనిత మనసు వశం తప్పింది.

ఆ చూపులు, తనపట్ల అతనికున్న ఆ ఇష్టం, ఆ ప్రేమ అనితను వివశురాల్ని చేసాయి. ఆమెకూ అతనిమీద పట్టరాని ప్రేమ కలిగి అది హృదయంలోనే ఓ ప్రవాహరూపం దాల్చింది. ఈ సంప్రదాయాలు ఈ కట్టుబాట్లు, ఈ వ్యవస్థ విధించిన అర్థం లేని నియమనిబంధనలు అన్నింటినీ త్రోసిరాజని ఒక్కసారి అతని గుండెలమీద వాలిపోయి ఆ ఆజానుబాహువుల్లో వొదిగిపోవాలన్న చిలిపికోర్కె కలిగింది.

ఆమె మనసును చదివినట్లుగా అన్నాడు అనురాగ్.

''మనిషి హృదయం చాలా విచిత్రమయింది అనితా..దాన్ని అర్థం చేసుకోవటం ఎవ్వరితరం కాదు. ఎలా? ఎందుకు ఎవరూ అన్న ప్రశ్నలకు అందులో తావుండదు. ప్రేమకు దేశ కాల పాత్రలు ఉండవేమో అనిపిస్తుంది అదొక ఫీలింగ్, అదొక అన్‌కంట్రోలబుల్ స్థితి! ఆ విషయం గ్రహించలేని ఈ సమాజం...వాళ్ళను వేలెత్తి చూపాలని, అపనిందల పాలు చేయాలని, విమర్శించాలని చూస్తుంది. సంప్రదాయపు సంకెళ్ళలో మనిషిని బంధించాలని చూస్తుంది''

అన్నాడు అనురాగ్ కాస్త ఉద్వేగంతో.

తను పైకి చెప్పలేకపోతున్న మాటల్ని అనురాగ్ నోటివెంట వింటున్నట్టుగా ఉంది అనితకు.

''మగవాడివి నీకే అలా ఉంటే ఒక స్త్రీనయిన నాకెలా ఉండాలి? అందులోనూ పెళ్ళయినదాన్ని'' అంది తల వంచుకుంటూ మెల్లిగా.

''భయపడుతున్నావా అనితా'' అన్నాడు అనురాగ్ అనిత చేతి మీద తన చెయ్యి వేసి భరోసా ఇస్తున్నట్టుగా.

ఆ స్పర్శకు ఉలిక్కిపడింది అనిత. మూడు నెల్ల పరిచయంలో మొట్టమొదటిసారి అతను తనను స్పర్శించాడు. ఆ స్పర్శ తన ప్రమేయం లేకుండానే తనలో ఓ వింత పులకింతను కలిగించింది. దాంతో అనిత మనసులో ఓ భయం చోటుచేసుకుంది.

'ఈ ఆకర్షణ అదుపుతప్పిన బండిలా ఎటుపోతుందో..ఏం చేస్తుందో' అన్న ఆలోచన రాగానే చటుక్కున చెయ్యి వెనక్కు తీసు



## మనిషిక్కడ-మనసక్కడ


బక్కపల్చ భామ భూమిక తెలుగులో బాగానే రాణిస్తున్నా ఆమె కోరిక మాత్రం బాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకోవాలని. ఒకటి రెండు హిందీ సినిమాల్లో చాన్సులొచ్చినా ఆ సినిమాలు ఆమెకి ఎలాంటి మేలూ చేయలేదు. తెలుగులో ప్రస్తుతం రెండు చిత్రాల్లో నాయికగా నటిస్తున్న భూమిక ఇక్కడ వస్తున్న మంచి ఆఫర్లని మాత్రం వదులుకోవడం లేదు. అలాగని తన పూర్తి దృష్టిని ఇక్కడ వుంచలేకపోతోంది. మనిషి ఇక్కడ వుంటుందన్న మాటేగానీ మనసంతా బాలీవుడ్ చుట్టే తిరుగుతుందిట. ప్చ్! హిందీలో ఆఫర్లు ఒక్కసారిగా వచ్చిపడితే బావుణ్ణు కదా!

కుంది.

''సారీ!'' అన్నాడు అనురాగ్.

''మా వీధి వాళ్ళంతా మన ఇద్దరి గురించి చెవులు కొరుక్కుంటున్నారు. నా వంక అనుమానంగా చూస్తున్నారు. మన ఇద్దరి క్యారెక్టర్స్‌కూ ఇదొక మచ్చ అవుతుం దేమో. లోకం ఈసడింపుల్ని, నిరసన చూపుల్ని, అసహ్యాన్ని భరించగలమా మనం?'' అంది అనిత తనలో తాను మాట్లాడుకుంటున్నట్టుగా.

''అనితా! ఒక ప్రశ్న సూటిగా అడుగు తాను. నిజం దాచకుండా చెప్పు. మీవా రితో నీ మ్యారీడ్ లైఫ్ హ్యాపీగా ఉందా? పూర్తి సంతృప్తితో ఉంటున్నావా? ఉంటే నా హృదయా నికి నువ్వింత దగ్గరయి ఉండేదానివి కాదని నా నమ్మకం'' అన్నాడు అనురాగ్ అనిత హావభావా లను చూపులను జాగ్రత్తగా గమనిస్తూ.




## స్నేహ 'బాయ్‌ఫ్రెండ్'?

**ఆమధ్య ఓ ప్రేమాయణం విషయమై నానా గొడవతో వార్తల కెక్కిన స్నేహ సదరు వ్యక్తి తనని అన్యాయంగా రచ్చకీడ్చి పరువు తీసాడని వాపోయింది. ఆ మాటెలా వున్నా తాజాగా స్నేహకి ఓ కొత్త బాయ్‌ఫ్రెండ్ దొరికాట్టండోయ్! ఏమాత్రం ఖాళీ దొరికినా అతనితోనే కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తుంది స్నేహ. షూటింగ్‌లలో వున్నా షాట్‌గ్యాప్‌లలో ఫోన్‌లో మాట్లాడుతుం దిట. ఇంతకీ అతనెవరనుకుంటున్నారు? ఆమె మేనల్లుడు నితి న్‌ట. ఈ ఐదేళ్ల నితిన్ అంటే స్నేహ ఎంతో లవ్వట. 'నా మేనల్లుడే నాకిప్పుడు మంచి ఫ్రెండ్. వాడితో ఆడుకుంటూ కబుర్లు చెప్పు కుంటే టైమే తెలీదు' అని ముడిసిపోతోంది స్నేహ.**

''అనురాగ్! నువ్వన్నట్టు ఉత్తరదక్షిణ ధృవా లను ఆ దేవుడు ఎందుకు కలుపుతాడో, ఎడ ముఖం పెడముఖంగా ఆ భార్యాభర్తలు ఒక ఇంట్లో కలిసి కాపురం చేస్తుంటే తమాషా ఎందుకు చూస్తుంటాడో నాకూ అర్థం కాదు. నేను నా భర్తతో సరదాలను, స్పందనలను, అను భూతులను, పరిపూర్ణ వైవాహిక జీవితాన్ని కోరు కున్నదాన్ని. మావారికి మాత్రం ఇవేవీ పట్టవు. ఊళ్ళు తిరగటం, డబ్బు సంపాదించుకుని రావటం ఒక్కటే ఆయన ధ్యేయం. ఒకసారి ఇల్లు వదిలి వెళ్తే మళ్లీ ఎప్పటికో రాక. ఫోన్‌లో ఫార్మాలిటీ పలకరింపులు తప్ప నా మనసు, నా తపన ఆయనకు అర్థం కావు. ఆయన ఆయా చోట్ల ఒంటరిగా ఎలా వుంటున్నారో, అసలు ఒంటరిగానే ఉన్నారో జంటను వెతుక్కున్నారో నాకు తెలియదుగానీ నేను మాత్రం ఈ ఒంటరి బ్రతుకు బ్రతకలేకపోతున్నాను.

అంతటి మనస్తాపంలో వున్నప్పుడు.. నువ్వు పరిచయం కావటం, నాకు తోడుగా నిలవటం అంతా కాకతాళీయమే అయినా నాలో ఎందుకో అపరాధ భావాన్ని కలిగిస్తోంది. తను మగవాడు గనుక ఎక్కడ ఏం చేసినా చెల్లుతుందేమోగానీ ఆడదాన్నయిన నాకు అలా కాదు కదా'' అంది అనిత దిగులుగా భయంగా.

''నీ అంతఃసంఘర్షణ నాకు అర్థమయింది. స్త్రీకి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అవసరమని చలం ఎందుకు చెప్పాడో ఆ రోజుల్లో ఆ పుస్తకాలు చదివినప్పుడు నాకు అర్థం కాలేదు గానీ ఇప్పుడు అర్థమవుతున్నాయి. అనితా! నిజానికి మనం ఒక గూటి పక్షులం కావల్సిన వాళ్ళం. విడివి డిగా.. ఒకరినొకరం ఇంత దూరం నుంచి చూసుకుంటూ బ్రతకాల్సి వస్తోంది'' అన్నాడు అనురాగ్ నిరాశగా.

''ఏం చేస్తాం?''

''అనితా! ఒక్కసారి నిన్ను నా గుండె లకు హత్తుకుని ఓదార్చాలనీ, అలాగే నేనూ సేదతీరాలనీ ఉంది'' అడగలేక అడుగుతున్నట్టుగా అన్నాడు అనురాగ్.

చటుక్కున తలెత్తి ఆశ్చర్యంగా చూసింది అనిత.

తన రెండు చేతుల్ని ముందుకు చాపాడు అనురాగ్.

''వద్దు!'' అంది అనిత ఖచ్చితంగా.

''మనం ఈ జన్మలో భార్యాభర్తలం ఎలాగూ కాలేము. కనీసం ఒకళ్ళకొకళ్ళం దగ్గరగా కూర్చుని ఊరట కూడా పొందకూడదా? ఇష్ట మైన వాళ్ళ స్పర్శ ఎన్నో గుండె గాయాలకు మలా ములా పనిచేస్తుంది అంటారు'' అన్నాడు అను రాగ్.

''వద్దు. ఈ చర్య ఎంత దూరం పోతుందో.. ఏ పరిణామాలకు దారి తీస్తుందో



అన్నది ఆ తరువాత మన చేతుల్లో ఉండదు. మనం ఎంత మంచివాళ్ళమయినా.... ఆకర్షణ ముందు ఓడిపోయి చెడ్డపేరు తెచ్చుకోవలసి వస్తే ఫలితాలు చాలా దారుణంగా ఉంటాయి. మనం మంచి స్నేహితుల్లా మిగిలిపోగలిగితే లోకానికి కాకపోయినా మన అంతరాత్మకు సమాధానం చెప్పుకోవలసిన అవసరం పడదు'' అంది అనిత ఏవేవో భయాలు మనసును పట్టిపీడిస్తుండగా.

కుర్చీలో రిలాక్స్‌డ్ గా కూర్చున్న అనురాగ్ చటుక్కున లేచి ''అయితే ఇక నేను వస్తాను'' అంటూ లేచాడు.

''కోపం వచ్చిందా?''

''లేదు సానుభూతి కలుగుతోంది నీమీదా..నామీదా''

''ఈ కోపంతో ఇంక ఇక్కడికి రావా?''

''బహుశా..రాను...వస్తే లోకం ఏమయినా అనుకుంటుంది..మీ ఆయనకు తెలిస్తే ఆయనా ఏమయినా అనుకుంటారు''

''అలా అంటావుగానీ నువ్వు తప్పక వస్తావు'' అంది అనిత అంతలోనే మళ్ళీ వివశురాలవుతూ.

''ఎలా చెప్పగలవ్?'' బింకంగా అన్నాడు అనురాగ్.



## తనుశ్రీ నాలెడ్జి

**జంషెడ్‌పూర్‌లో పుట్టి పెరిగిన తనుశ్రీ దత్తా సినిమా తారగా మారాక ముంబాయికి షిఫ్టయింది. ఆమె సినిమాల్లో కొచ్చి మూడు నాలుగేళ్లు కూడా కాలేదింకా. కానీ ముంబాయి మహానగరం మ్యాప్ మొత్తం ఆమె బుర్రలోకి వచ్చేసిందిట. ఎలాగంటారా? ఎవరైనా ఆమెకి కావలసిన వాళ్లు ఆమెని కలవడం గురించి ఫలానా చోట వున్నామని చెప్పి ఎలా రావాలి అంటే- ఫలానా రోడ్డుగుండా ఫలానా షాపు పక్కనుంచి ఫలానా సందులోంచి... అంటూ ఇలా ఎంచక్కా ఫోన్లోనే మ్యాప్ గీసినట్టు ఫర్‌ఫెక్ట్‌గా చెప్పేస్తుందిట. ఆమె డైరెక్షన్‌ని ఫాలో అయితే చాలు, ఎలాంటి కన్‌ఫ్యూజన్ వుండదట. నగరం గురించి ఇంత అవగాహన వున్న వాళ్లు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా అయితే మరింత రాణించే అవకాశం వుంది కదా!**

''నేను అయస్కాంతాన్ని..నువ్వు ఇనుము..ఆకర్షణ తప్పదు''

''మాటలు ప్రేమగా చెబుతావ్. మనసూరిస్తావ్..దగ్గరికి రమ్మంటే మాత్రం దూరం దూరం అంటావ్. అసలు నీ ఉద్దేశమేంటో అర్థం కాక చస్తున్నాను''

''ఆమాత్రం ఆడదాని మనసు అర్థం చేసుకోలేవా? నువ్వు నాకు కావాలి! నీ సాన్నిధ్యం కావాలి. నీతో రోజంతా ఇలా మాట్లాడుతూనే ఉండాలి. అందులో నాకు ఆకర్షణ వుంది. ఆనందం వుంది. కానీ దాంతోపాటు భయమూ ఉంది''

''అయితే నేనొచ్చి నిన్ను భయపెట్టడమెందుకు ఇంక రానులే''

''రెండు హృదయాలకు సంబంధించి మన సక్రమ సంబంధం రెండు శరీరాలకు సంబంధించిన అక్రమ సంబంధంగా మారే ప్రమాదం లేదని నీకూ, నాకూ అనిపించినంతవరకూ యధేచ్ఛగా నువ్వు రావచ్చు, పోవచ్చు'' అంది అనిత నిజంగానే అనురాగ్ రాడేమో అనే భయంతో.

చిరునవ్వుతో 'బై' చెప్పి మనసులో మాత్రం 'ఈ భయాలు, ఈ బింకాలు ఎప్పుడూ ఇలాగే ఉండవులే. ఏదో ఒక బలహీన క్షణంలో మన ఇద్దరి మధ్య నుంచీ మంచులా కరిగిపోయి నువ్వనుకున్నట్టే ప్రమాదంలో పడేస్తాయి' అనుకుంటూ వెళ్ళిపోయాడు అనురాగ్.

★ ★ ★

అనురాగ్ ఇంటికెళ్ళేసరికి శ్రావణి కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ కనిపించింది.

''ఎందుకు ఏడుస్తున్నావ్?'' కసురుకున్నాడు అనురాగ్.

''రాత్రి పది అవుతున్నా ఇంకా మీరు ఇంటికి రాలేదు. మీకేమయిందో అని చచ్చేంత భయం వేసింది'' అంది శ్రావణి.

''ఏమవుతుంది చస్తానా? చావనీ..బతికి ఏం సుఖపడాలి గనుక..నిన్ను కట్టుకోవటంతోనే నా బతుకు నాశనమయింది''

''...?!''

''ఇదిగో శ్రావణీ..ఇప్పుడే చెబుతున్నాను. నువ్వు నాకు నచ్చలేదు. నేను కోరుకున్న భార్య నీలాంటిది కాదు. అందుకే నా ఆనందం కోసం నాకు నచ్చిన ఒకావిడతో స్నేహం చేస్తున్నాను. గర్ల్ ఫ్రెండ్‌లాంటిదన్నమాట. ఆమె అంటే నాకు చాలా ఇష్టం. ప్రేమ...అర్థమయిందా?'' అప్పుడన్నా మనిషిలో కాస్త చలనం వచ్చి కోపం, ఈర్ష్య లాంటివి కలుగుతాయేమోనని ఉన్న విషయం దాచకుండా చెప్పాడు అనురాగ్. అంతా విని-

''అన్నం వడ్డించమంటారా?'' అంది కూల్‌గా శ్రావణి. ఆశ్చర్యంతో తలెత్తి చూసాడు అనురాగ్.

''నువ్వసలు మనిషివేనా..చెక్కబొమ్మవా? నీ మనసులో కోపం, ఆవేశం, ఈర్ష్య, విచారం అనేవి ఉండవా అసలు?'' అన్నాడు చిరాగ్గా.

''మీరు చెప్పే అబద్ధాన్ని నిజం అని నమ్మేటంతటి అమాయకురాల్ని కాదులెండి నేను'' అంది శ్రావణి తడికళ్ళతోనే నవ్వుతూ.

''లేదు..నేను చెబుతున్నది నిజం!'' వత్తిపలుకుతూ అన్నాడు అనురాగ్.

''నిజమయితే అయింది లెండి..మీకు నచ్చిందంటున్నారు కదా..చిన్నపిల్లవాడు అందమైన బొమ్మను చూసి 'బాగుంది కావాలని' మారాం చేసి తీసుకుని..కాసేపు ఆడుకుని..ఆ తరువాత అక్కడ పెట్టేస్తాడు''

''ఒకటి అడుగుతుంటే ఒకటి చెబుతావేమిటి? నేను చెప్పింది బొమ్మ గురించి కాదు అందమైన ఆడదాని గురించి''

''నేను చెప్పిందీ అందమైన ఆడదాని గురించే...ఆకర్షణీయమైంది ఏదయినా కావాలని అనిపిస్తుంది కదా ఎవరికయినా? కానీ క్షణికమైన ఆ ఆకర్షణ తగ్గాక అప్పటిదాకా ఆడుకున్న బొమ్మను పిల్లవాడు విసిరేసినట్లు, అప్పటిదాకా వాడుకున్న ఆడదాన్ని మగవాడూ అలాగే వదిలేస్తాడు. కానీ, ఈ దేశపు స్త్రీల విషయంలో అదంత తేలిక కాదు''

''నువ్వేం మాట్లాడుతున్నావో నా కర్థం కావటం లేదు'' అన్నాడు అనురాగ్ ఆశ్చర్యంగా.

''అన్ని మాటలూ అన్ని సమయాల్లో అందరికీ అర్థం కావు. ఎంత అర్థమయితే అంతే అర్థం చేసుకుని మిగతాది వదిలెయ్యండి. ప్రస్తుతానికి భోజనానికి రండి'' అంది శ్రావణి.

''నాకొద్దు. నేను ఆవిడతో కలిసి భోజనం చేసి వచ్చాను'' కసిగా అన్నాడు అనురాగ్.

''ఇందాకటి నుంచీ తెగ ఆకలేస్తున్నా మీతో కలిసి భోజనం చేయాలని అలాగే కూర్చున్నాను'' అంటూ వంటగదిలోకి వెళ్ళి తనకొక్కదానికే కంచంలో వడ్డించుకుంది శ్రావణి.

అనురాగ్‌కూ ఆకలిగా ఉంది. అందులోనూ భార్యవంట చాలా రుచిగా ఉంటుంది అందుకే ఓ మెట్టు దిగి వచ్చి ''ఒక్కదానివే ఏం తింటావులే. నాకూ కొంచెం వడ్డించు'' అన్నాడు.

'కొంచెం' అన్నవాడు కంచం ముందు కూర్చుని బాగానే లాగించటం చూసి తనలో తనే నవ్వుకుంది శ్రావణి.

అనురాగ్ భోజన ప్రియుడు. అలాంటి భర్తకు ఇష్టమైన పదార్థాలు వండి దగ్గర కూర్చుని కొసరి కొసరి వడ్డించటంలో అపరిమితమైన ఆనందం, తృప్తి దొరుకుతాయి శ్రావణికి.

ఇవ్వటంలో ఉన్న హాయి స్త్రీకి తెలిసినంతగా పురుషుడికి తెలియదు. ఇద్దరూ మౌనంగా భోజనం చేస్తున్నారు.

మాటల తూటాలను తను ఎంతగా పేలుస్తున్నా ఇసుమంతయినా చలించకుండా నిబ్బరంగా ఉన్న భార్యను చూస్తుంటే, కసి, ఉక్రోషం తన్నుకొని వస్తున్నాయి అనురాగ్‌లో. అందుకే మళ్ళీ-

''ఎందుకో నువ్వు నాకు తగిన భార్యవు కాదనిపిస్తోంది'' అన్నాడు.

''నాకూ అలాగే అనిపిస్తుంది'' అంది ఠక్కున శ్రావణి.

''ఏమని?''

''నేను మీకు తగినదాన్ని కాదని! మీరెక్కడ నేనెక్కడ''

''కదా..ఆవిడయితే..అదే ఆవిడంటే అనిత...నాకు పర్ఫెక్ట్ మ్యాచ్..నీకు చదువు లేదు..మంచి ఫిజిక్ లేదు..గ్లామర్ లేదు. ఫాస్ట్‌నెస్ లేదు..ఆ దేవుడు ఆవిడతో కాకుండా నీతో నన్ను ఎందుకు కూర్చినట్లు?'' నిలదీసి అడుగుతున్నట్లుగా అన్నాడు అనురాగ్. ఒక్క నిముషం మౌనంగా ఉండి..తలెత్తి భర్త ముఖంలోకి చూస్తూ ''ఆ దేవుడు చేసిన బొమ్మలం మనం..ఆయన తన బొమ్మలకు చేసే పెళ్ళిళ్ళు ఆయన ఇష్టం..ప్రశ్నించటానికి మనమెవరం?'' అంది శ్రావణి.

''వేదాంతమా?''

''ఇది వేదాంతంలా అనిపించిందా మీకు. అయితే మామూలు మాటల్లో వివరంగా చెబుతాను. నేను వేదపాఠశాలలో వేదం చదువుకుంటున్నప్పుడు నా సహవిద్యార్థి వేదవ్యాస్ అని ఒకడు ఉండేవాడు. ముఖంలో బ్రహ్మవర్చస్సు ఉట్టిపడుతుండేది. గంభీరమైన కంఠంతో పొల్లుపోకుండా స్పష్టంగా వేదమంత్రాలు చదువుతుంటే చెవుల్లో అమృతధారలు ఆపాతమధురంగా వచ్చిపడుతున్నట్లు ఉండేది. ఉత్తమ సంస్కారం, వినయవిధేయతలు, ఎవరినీ నొప్పించని ఆ మనస్తత్వం చూసి 'ఇతడే నాకు తగిన భర్త' అని ఎన్నోసార్లు అనుకున్నాను...కానీ అతన్ని భర్తగా పొందగలిగానా?''

ఆ మాటలకు ఒక్కసారిగా అదిరిపడ్డాడు అనురాగ్.

''అంటే...అంటే పెళ్ళికాక ముందు నువ్వు ఒకడ్ని ప్రేమించావా?'' అన్నాడు కోపంగా.

''తగిన భర్తను ఎంచుకోవటం ప్రేమించడం అవుతుందా...రాజుల కాలంలో రాజకుమార్తె చేతికి వరమాల ఇచ్చి 'నీకు నచ్చిన వాడ్ని వరించు' అని నిండుసభలో పెండ్లికొడుకులను నిలబెట్టి కూతుర్ని పంపించే వాడు తండ్రి. అది ప్రేమించటం అయితే ఆ లెక్కన ఆమె ఎంత మందిని ప్రేమించినట్లు? ఇంతకూ నేను చెప్పవచ్చే దేమిటంటే ఆ దేవుడు ఆరోజు అతనితో నాకు ముడిపెట్టకపోబట్టే కదా ఈరోజు నేను మీకు తగని భార్యనయినాను. తగినవాళ్ళకు తగిన వాళ్లతో ముడిపెట్టకుండా తగని వాళ్ళతో ముడిపెడుతున్నాడంటే ఆ లెక్కలేంటో ఆ దేవుడికే తెలియాలి. మనకు తెలిసినా తెలియకపోయినా నా నమ్మకం ఏంటంటే దేవుడు లెక్క ఎప్పుడూ తప్పదని!'' అని అంటూండగానే మనసులో భుజాలు తడుముకున్నాడు అనురాగ్.

''నీ మాటల్లో వ్యంగ్యం నాకు అర్థమయింది నేనూ చదువుకున్నదాన్ననీ, మీరు ఇంగ్లీషు చదువుకుంటే నేను సంస్కృతం చదువుకున్నాననీ చెప్పుతున్నావ్. నేను 'నువు నాకు తగినదానివి కాదు' అన్నానని, 'నువ్వే నాకు తగినవాడివి కాదు' అని అర్థం వచ్చేలా ఆ వేదవ్యాస్‌గాడి కథ అల్లావ్?'' కోపంగా చూస్తూ అన్నాడు అనురాగ్.

''అయితే మీ అనిత కథా కల్పితమేనా?''

''కాదు..నిజం''

''అలాగే వేదవ్యాస్ కథానిజమే...''


''నీకు మాటలు రావని, నువ్వు చాలా అమాయకురాలివనీ అనుకున్నాను ఇన్నాళ్ళూ-'' కంచంలో చెయ్యి కడుక్కుని లేస్తూ అన్నాడు అనురాగ్.

''ఇన్నాళ్ళూ మాట్లాడాల్సిన అవసరం రాలేదు. మీకూ, నాకూ మధ్య 'ఆవిడ'ల ప్రస్తావన ఇంతకు ముందెన్నడూ రాలేదుకదా...నిలకడగా, ప్రశాంతంగా ఉన్న నీళ్ళలో రాయి

## పవన్ అంటే బలే ఇష్టం!

**బొమ్మరిల్లు భామ త్రిషకి ఇటీవల విడుదలైన 'ఆడవారి మాటలకు అర్థాలు వేరులే' మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ సినిమా విజయం పట్ల తన ఆనందాన్ని వ్యక్త పరిచిన త్రిష ఈ సందర్భంగా మరో సంగతి కూడా సెలవిచ్చింది. త్రిషకి పవన్ కల్యాణ్ అంటే వల్లమాలిన అభిమానంట. అవకాశం ఎప్పుడొస్తుందోగానీ పవన్‌తో కలిసి నటించాలని తెగ ఉబలాటపడుతోంది త్రిష. ఆమె కోరిక అతి త్వరలోనే తీరాలని కోరుకుందాం. అఫ్ కోర్స్... అన్నవరం సినిమాలో త్రిష ఓ పాత్రలో కనిపిస్తుంది కదండీ! అది వేరే సంగతి. పవన్‌తో ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ హీరోయిన్‌గా నటించాలనేది త్రిష అభిలాష.**






వేస్తే.. అవి కదలకుండా ఎలా ఉంటాయి?''

''అయితే నీకూ ఈర్ష్య కలుగుతోందన్నమాట'' మనసులోనే ఆనందిస్తూ అన్నాడు అనురాగ్.

''ఈర్ష్య కాదు జాలి కలుగుతోంది మీమీదా.. ఆవిడ మీద కూడా. ఎందుకంటే ఆకర్షణ కుండే ఆయుష్షు చాలా తక్కువ. దీపం తన చుట్టూ తిరిగే పురుల్ని చూస్తుండగానే నిముషంలో కాల్చేసినట్టు 'ఆకర్షణ' అనేది రెండు జీవితాలను తన చుట్టూ ఓ అరక్షణం తిప్పుకుని ఆ తర్వాత కాల్చి బూడిద చేస్తుంది. చేతులు కాలాక ఆకులు పట్టుకుందామన్నా అవి దొరకవు. చేతులు ఆ ఇద్దరి శీలాలయితే ఆకులు ఈ సమాజం, ఈ వ్యవస్థ'' అంది శ్రావణి.

అనురాగ్‌కు వెంటనే అనిత గుర్తుకు వచ్చింది. ఆమె పడుతున్న భయం, ఆందోళన, తన ఆకర్షణ నుంచి తనను తాను వెనక్కు లాక్కోవటానికి చేస్తున్న విశ్వప్రయత్నం అన్నీ గుర్తుకు వచ్చి.. వాటితో భార్య మాటల్ని సమన్వయం చేసుకుని తనూ భయపడ్డాడు.

తన మనస్థితిని తన భార్య ఎక్కడ కనిపెడుతుందోననే భయంతో ''నాకు నిద్రొస్తోంది'' అని వంక చెప్పి బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

★ ★ ★

బెడ్‌లైట్ వెలుతురులో.. అటు తిరిగి మంచం కొసకు పడుకుని ఉన్న భర్తను గమనించింది శ్రావణి.

అతను పడుకున్న తీరును బట్టి కోపంతోనూ, చిరాకుతోనూ, గర్వభంగంతోనూ ఉన్నాడని గుర్తించి తనలోతనే నవ్వుకుంది. తను కట్టుకుని వున్న వెంకటగిరి జరీ చీరను విప్పి దూరంగా విసిరేసి.. వెనకనుండి వచ్చి అమాంతం భర్త మీద పడిపోతూ ''ఈ రాత్రి నేను వరూధిని వేషం కడుతున్నాను. మీరు ప్రవరాఖ్యుని వేషం కడతారో, మాయాప్రవరుని వేషం కడతారో మీ ఇష్టం. మీరే వేషం కట్టినా మనం ఆలుమగలం కనుక తప్పులేదు'' అంది.

ఊహించని ఆ హఠాత్ సంఘటనకు నివ్వెరపోయాడు అనురాగ్. బెడ్‌రూమ్‌లోనూ భుజం చుట్టూ కొంగువేసుకుని పడుకునే తత్వం కలిగిన శ్రావణి ఆరోజు అలా ప్రవర్తించటం వింతగా ఉంది; జీర్ణించుకోవటం కష్టంగానూ ఉంది అతనికి.

''ఛీ! ఛీ! ఏమిటిది లే.. నీకు సిగ్గులేదూ!'' అన్నాడు.

''ఓహో! ఇప్పుడు మీరు ప్రవరాఖ్యులన్న మాట.. 'హతవిధీ!' లా 'ఛ! ఛ' అన్నారంటే నేను మరింత రెచ్చిపోవాలి'' అంటూ తన రెండు చేతులతో భర్త ముఖాన్ని తనకు అభిముఖంగా తెచ్చుకుంటూ బుగ్గలమీదా, పెదవుల మీదా గాఢంగా ముద్దులవర్షం కురిపించింది.

కోపం, చిరాకులతో ఒక్క ఉదుటున ఆమెను దూరంగా నెట్టివేసాడు అనురాగ్. ''నువ్వసలు ఆడదానివేనా... నువ్వింతగా బరితెగించగలవని నేననుకోలేదు'' అన్నాడు పట్టరాని కోపంలో నోరుజారుతూ. ఆ తరువాత 'స్లిప్ ఆఫ్ ద టంగ్' అనుకుంటూ నాలిక కొరుకుకున్నాడు. అదోలా వ్యంగ్యంగా నవ్వింది శ్రావణి. వచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టకుండా ఆ నవ్వు బెడ్‌లైట్ వెలుతురులో అనురాగ్‌కు అస్పష్టంగానే అయినా అర్థమయ్యేలాగా కనిపించింది.

''మబ్బుల చాటు చంద్రునిలా సిగ్గుల మేలిముసుగు చాటున ఉండే ఇల్లాలు మీకు నచ్చదుగా.. అందుకే సిగ్గువిడిచి, నా స్త్రీత్వాన్ని కాసేపు పక్కకు పెట్టి, మీతో సరసమాడాను. ఫలితంగా మీరు నన్ను బరితెగించిన దానిని అన్నారు. మీ మగవాళ్ళ మనసు చాలా విచిత్రమయింది. 'కట్టుకున్న పెళ్ళాం మోడ్రన్‌గా, ఫాస్ట్‌గా, చొరవగా ఉండాలని కోరుకుంటారు తీరా అలా ఉండబోతే 'బరితెగించావు' అంటారు. మీకు తెలియకుండానే మీ మనసూ మన సంస్కృతీ, సంప్రదాయాలను ఇష్టపడతాయి, గౌరవిస్తాయి అన్న విషయం గుర్తించలేక కుహనా సంస్కృతుల వెంటబడి మమ్మల్ని ఇబ్బందిపెట్టి ఆ తరువాత మీరూ ఇబ్బందులు పడుతుంటారు. అయినా మా ఇష్టం వచ్చినట్లు, మా స్వభావానికి తగినట్లు మమ్మల్ని ఉండనీయకుండా మీ కోర్కెల పేరిట మాకు ఆంక్షలు పెట్టడం మీకు న్యాయమా?'' అంది శ్రావణి. భర్తకళ్ళల్లో కళ్ళు పెట్టి సూటిగా చూస్తూ.

ఆ చూపులవాడి గుండెల్లో గుచ్చుకోవటంతో చటుక్కున చూపు వాల్చేసాడు అనురాగ్. భర్త దీనస్థితి శ్రావణినీ బాధించింది. ఇంకా ఆ విషయాన్ని పొడిగించి అతన్ని అవమానించటం ఇష్టంలేక 'మీరు వాస్తవాన్ని గుర్తించాలనే... కొంచెం ఓవర్‌గా ప్రాక్టికల్‌గా చెప్పాల్సి వచ్చింది. షో కేసులో అందమైన బొమ్మను చూసి 'అది కావాలని' తల్లి దగ్గర మారాం చేసే కుర్రాడిలా, 'రోడ్డుమీద కనిపించే ప్రతి గ్లామరస్ గర్ల్‌లా నా భార్య మారిపోవాలని'కోరుకుంటే అది జరిగే పని కాదని చెప్పటానికే ఇలా ప్రవర్తించాల్సి వచ్చింది. ఆకర్షణకున్న శక్తి బలమైనది అయితే ప్రేమకీ అనుబంధానికీ ఉన్న శక్తి అంతకన్నా గొప్పది. దృఢమైంది'' అంది శ్రావణి భర్తను అనునయించే ధోరణిలో.

''శ్రావణీ నన్ను క్షమించు! నీ శక్తిని, నీ తెలివిని తక్కువ అంచనా వేసి నేను చాలా పొరబాటు చేసాను'' భార్య వళ్ళో తలపెట్టుకుని పడుకుని సేదతీరుతూ అన్నాడు అనురాగ్.

మునివేళ్ళతో భర్త జుట్టు సవరిస్తూనే కాసేపు అంతర్ముఖిగా ఉన్న శ్రావణికి ఆ సమయంలో ఇందాక భర్త ప్రస్తావించిన 'అనిత' గుర్తుకు వచ్చింది. మనసంతా జాలితో నిండిపోయింది. ఆ సాటి స్త్రీ మీద.

''ఏమండీ.. ఇందాక మీరు అన్న ఆ అనిత అనే ఆవిడ కల్పితపాత్ర అయితే ఫరవాలేదుగానీ నిజంగా ఆవిడ ఉండి ఉంటే మీమీది ఆకర్షణ ఆమె జీవితాన్ని ఏ ముళ్ళకంచెల్లోకి లాక్కెళుతుందో ఒకసారి ఆవిడ గురించి కూడా ఆలోచించండి. ఆకర్షణకున్న మహత్తర శక్తికి మునులు, ఋషులే దండకమండలాలను వదిలిపెట్టి లొంగిపోయారు. ఆవిడ పెళ్ళికాని కన్నెపిల్ల అయితే మీ మూలంగా ఆమెకు భవిష్యత్తులేకుండా పోతుంది. పెళ్ళయిన స్త్రీ అయితే ఆమె సంసారం ఛిద్రమై రెంటికీ చెడిన రేవడి అవుతుంది. కనుక మీ వల్ల జరగబోతున్న ఈ అనర్థం నుంచి ఆమెను కాపాడాల్సిన బాధ్యత మీకుంది..'' అంది శ్రావణి. ఆమె వ్యక్తిత్వానికి ముగ్ధుడైపోయాడు అనురాగ్. 'నిజమే. అది నా తక్షణ కర్తవ్యం. నా ప్రేరణ వల్లే ఆమె నా ఆకర్షణలో పడిపోయింది' అనుకున్నాడు అనురాగ్. ఆ తరువాత- అనురాగంతో భార్యను దగ్గరికి తీసుకుంటూ, కళ్ళతోనే, ఆమెకు తన కృతజ్ఞతలు, ప్రశంసలు తెలియచేసాడు.

☆